కథ

# ఈ కన్నీళ్ళకి అర్థం...

విశాల (ఆ)వరణలో ప్రముఖ వ్యాపారి రంగనాథంగారి అందమైన రంగురంగుల భవంతి. దాని కాంపౌండ్‌ని ఆనుకొని అర ఎకరం స్థలంలో రకరకాల పూల మొక్కలతో చక్కని గార్డెన్. అదీ రంగనాథందే. ఆయనకు మొక్కలన్నా పువ్వులన్నా ప్రాణం.

ఇరవై రకాల గులాబీలున్న ఆ గార్డెన్‌లో ఒక ప్రక్క పొడవాటి గ్లాస్ హవుస్. దానిలో విదేశీ పూల మొక్కలు! ఆ మొక్కలకు తగిన చల్లదనం కోసం ఏసీ ఏర్పాటు!

గార్డెన్ వెనక భాగంలో చిన్న పెంకుటిల్లు. అందులో రామయ్యతాత, ఆయన భార్య లక్ష్మమ్మ. గార్డెన్‌లో అక్కడక్కడ నీడ కోసం అమర్చిన రంగురంగుల పెద్ద గొడుగులు. వాటి కింద సిమ్మెంట్ బెంచీలు.

రంగనాథం ఎంత బిజీగా వున్నా రోజూ సాయంకాలం ఒక గంట అయినా భార్యాబిడ్డలతో గార్డెన్‌లో కాలక్షేపం చేసి మొక్కల్నీ పువ్వుల్నీ చూసి ఆనందిస్తూ ఉంటాడు. ఆ మొక్కల్ని కన్నబిడ్డలాగ సాకే రామయ్య తాత అంటే అందరికీ అభిమానమే. తాత యిచ్చే పువ్వు ధరించి ఆయన ఆశీర్వాదం పొంది పరీక్షలు రాస్తే ఫస్ట్‌క్లాస్ గ్యారంటీ అని రంగనాథంగారమ్మాయికొక నమ్మకం!

రామయ్య దంపతులు ఉదయం నిద్ర లేస్తూనే ముఖం కడుక్కొని మొక్కలకు గొప్పులు తవ్వి, నీళ్ళు పెట్టి, ప్రతి మొక్కనూ పరిశీలించి చీడపట్టిన కొమ్మల్ని తీసేస్తుంటారు. మొగ్గలు తొంగి చూస్తోంటే పొంగిపోతారు. రోజురోజుకీ వాటి పెరుగుదల చూస్తూ ఆనందిస్తారు. గ్లాస్ హవుస్ లోని మొక్కలకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. వేడిమి ఎక్కువ, తక్కువ కాకుండా చూసుకుంటూ. రాలి ఆకుల్నీ, ఎండిన కొమ్మల్నీ తొలగిస్తూ మొక్కల ఆరోగ్యం, ఎదుగుదల చూసి ఆనందిస్తూంటారు. అదే కాలక్షేపం వాళ్ళకి.

రామయ్య రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగి. ఇప్పుడు తోటమాలి. నాలుగు వేలు పెన్షన్ వస్తుంది. రంగనాథం ప్రతి నెలా వెయ్యి యిస్తాడు. అది కాక పుష్పగుచ్ఛాలు కట్టి ఇస్తాయి చేస్తుంటాడు. పొడవైన కాడలతో ఉండే విదేశీ పుష్పాలూ, దేశవాళీ పుష్పాలూ ఆకర్షణీయమైన ఆకులతో ఆయన కట్టే పుష్పగుచ్ఛాలకు మంచి డిమాండ్ ఉంది. ఒక్కొక్కటీ పూలసంఖ్యను బట్టి వంద రూపాయిల పైమాటే. ఒక్కోదానికి ఇరవై చొప్పున తను తీసుకొని మిగిలిన సొమ్ము రంగనాథానికి అందజేస్తాడు. అన్ని లెక్కలూ పక్కా. ఇంటి అద్దె లేదు. మిగులు బడ్జెట్‌తో వాళ్ళు హాయిగానే ఉన్నారు.

★ ★ ★

ఆ రోజు ఉదయాన్నే-

''అమ్మా!'' అన్న పిలుపు వింటూనే, మొక్కలకు నీళ్ళు పోస్తున్న లక్ష్మమ్మ కాంపౌండ్ గేటు వైపు చూసి చటుక్కున నీళ్ళ గొట్టం వదిలేసి చేతులు చెంగుతో తుడుచుకుంటూ ఆత్రంగా పరిగెత్తి గేటు తెరిచి అతనిని కౌగలించుకొని జుట్టు నిమురుతూ-

''ఎన్నేళ్ళకు కనిపించావురా! అంతా బాగున్నారా? కోడలు ఎలా ఉంది? నందూ, విందూ బాగా చదువుకుంటున్నారా?'' ప్రశ్నలు కురిపించింది.

సమాధానం చెప్పకుండా అమ్మవైపు చూస్తూ అలాగే ఉండిపోయాడు గోపాల్. అతని కళ్ళల్లో చివ్వున ఎగిసిన కన్నీళ్ళు! ఆ కన్నీళ్ళు చిన్ననాటి మధుర స్మృతులు!

చీడకొమ్మను కత్తిరించి-చేతులు కలిపి నడిచి వస్తున్న తల్లీకొడుకుల్ని చూస్తూ నిలుచున్నాడు రామయ్య. ఓ క్షణం కొడుకు మీద దృష్టి నిలిపి, తర్వాత చేతిలోని చీడకొమ్మ మీదకు దృష్టి మళ్ళించి, దాన్ని బలంగా చెత్తబుట్టలోకి విసిరేశాడు.

''ఎలా ఉన్నావు నాన్నా!'' ఆయన చెయ్యి పట్టుకొని మృదువుగా నొక్కుతూ ఆత్రంగా అడిగాడు గోపాల్. ఆయన పెదవుల్లోంచి వెలువడిన చిన్న హాసమే సమాధానం!

ఇంకాసేపు అక్కడే వుంటే ఆయన నోట ఎలాంటి మాటలొస్తాయో అని భయం కాబోలు లక్ష్మమ్మ కొడుకుని యింట్లోకి లాక్కుపోయింది. మిగిలిన తోట పనిలో నిమగ్నమయ్యాడు రామయ్య.

ఆ యిల్లంతా ఒకటే గది. ఒక ప్రక్క చిన్న వంటిల్లు. ఇంకో ప్రక్క స్నానాల గది. ఒక మూల పెద్ద టేబుల్. దానిమీద పుష్పగుచ్ఛాలు కట్టడానికి పనికొచ్చే సామగ్రి. కుర్చీలు లేవు. రెండు, మూడు ముక్కాలి పీటలు, మంచం, దాని కింద రెండు పెట్టెలు.

స్నానం చేసి రమ్మని కొడుకుని బాత్రూంలోకి పంపి, తను బయటకెళ్ళింది లక్ష్మమ్మ. వీధి చివర సెంటర్‌లో కిరాయికి పప్పు రుబ్బే షాపుంది. వాళ్ళవీ, వీళ్ళవీ పప్పుముద్దలూ, చట్నీలూ కొంచెం కొంచెం దాచేసి అమ్ముకుంటూ ఉంటాడు షాపువాడు. అలాంటివి కొనుక్కోవడం తప్పే. అయినా కొడుకు కోసం ఆ తప్పు చేయడానికి సిద్ధపడిందా కన్నతల్లి.

కొడుక్కి నేతి పెసరట్లు యిష్టం. లక్ష్మమ్మ కాస్త పెసరముద్ద, ప్రక్కనున్న పాలబూత్‌లో చిన్న నేతి ప్యాకెట్ కొని తెచ్చింది. అప్పటికి రామయ్య పని ముగించి యింట్లోకొచ్చాడు. గోపాలం స్నానం చేసి ముక్కాలి పీట మీద కూర్చున్నాడు.

కొని తెచ్చిన పెసర ముద్దతో నాలుగు పెసరట్లు అయ్యాయి. కొడుక్కి మూడు, భర్తకి ఒకటి ప్లేట్లలో వేసి అల్లం చట్నీతో యిచ్చింది-లక్ష్మమ్మ. బాల్యం జ్ఞాపకం వచ్చి కన్నీళ్ళు తిరిగాయి గోపాల్‌కి. ఈ కన్నీళ్ళు తల్లిప్రేమకు జోహార్లు!

అమ్మ ఎప్పుడూ అంతే. నాన్న కంటే తనకే ఎక్కువ యిస్తుంది. తన ప్లేటులోని అట్టు తీసి అమ్మకిచ్చి, తినమని బలవంతం చేశాడు. అమ్మ వంటలు కమ్మదనమే వేరు. ఆ రోజులూ, ఆ ఆనందమే వేరు. అన్నీ కోల్పోయినట్లు గోపాల్ హృదయం ఒక్కసారిగా శూన్యం అయింది.

టిఫిన్ ముగించి, టీ తాగాక-వాళ్ళమ్మాయిని పెళ్ళికూతుర్ని చేస్తున్నారట. పేరంటానికి రమ్మని అమ్మని పిలవడానికి కారులో అమ్మలక్కలొచ్చారు. రాలేనని అమ్మ చెబుతున్నా వినకుండా..అలా నిలబడి రెండు అక్షింతలు జల్లి, పోవచ్చని బలవంతంగా లాక్కుపోయారు.

చిన్నప్పటి నుంచీ గోపాల్‌కి తండ్రి అంటే భయమే. అమ్మ వెళ్ళిపోయాక ఏం చేయాలో తోచక అట్టే నిలబడిపోయాడు.





రామయ్య గర్జిం చలేదు. కూర్చో మని కొడుక్కి సైగ చేసి తన పనులు చేసుకుంటూనే, తను కట్టే ప్రస్తుగు వ్యాలకు టౌన్‌లో ఎంత డిమాండ్ ఉందో, ఆ ఊళ్లోని జనం తనని ఎంతగా గౌరవిస్తున్నారో, కొడుకు మరిచిపోయినా తాను హాయిగా జీవిస్తున్నారో - వివరిం చడం మొదలు పెట్టాడు.

తండ్రి చెబుతూనే ఉన్నా ు. కొడుకు వింటూనే ఉన్నాడు.

కానీ ఇద్దరి మనసులూ గత ్ని తవ్వుకుం టూనే ఉన్నాయి.

★ ★ ★

ఉన్నంతలో గారంగానే పెరి డు గోపాల్. తం డ్రి బయటకు కఠినంగా నిపించినా ఏ లోటూ లేకుండా కొడుకుని పెం చాడు. చదువు పూర్తయి, ఉద్యోగం దొరికి పెళ్ళ య్యాక ఊహిం ... మార్పులు!

కొత్త కోడలు యింట్లో అడుగు పెట్టాక- అత్తా మామలమధ్య పొరపొచ్చాలు లే వు. అరు పులూ ఆక్రోశాలూ లేవు. అస ు ఏ సమస్యా ...

... తిరగానే వేరింటి ... పురం అనడం ... పెట్టింది రాధ. ... తల్లిదం ... వేరింటి కాపురంలోని ... జా ఏకరువు

పెట్టడ మొదలుపెట్టారు. అది ... గే పని కాదని మొహ మాట ... గానైనా చెప్పగలిగాడు గోపాల్.

మరో నాలుగు నెలలకు ఆశ్చర్యకరంగా గోపాల్‌కి బదిలీ ... యింది. ఏకంగా రాజధానికే! ఇందులో అతని ... మామగారి కృషి చాలా ఉందని అందరూ అనుక ... న్నారు.

గో ... హైదరాబాద్‌లో కాపురం పెట్టిన ఏడా దికి ... మూ పుట్టాడు. బారసాలకు రామయ్య దంపతు ... లు వెళ్ళారు కాని ఆ యింట్లో రాధ మహా ... కి. ఆమె తల్లిదండ్రులదే పెత్తనం. మహా రాణి ... సన్నల్లో మెలగడమే అదృష్టం అన్నట్లు గోపా ... ప్రవర్తన! వారం పది రోజులుండి సిటీ అం ... చూసి వద్దామనుకున్న రామయ్య దంప తులు మర్నాడే తిరుగు ప్రయాణ అయ్యారు.

తర్వాత విందూ పుట్టాడు. దాని ... లకూ అంతే.

ఆ తర్వాత గోపాల్ నుంచి ఉత్తరాలు లేవు. రాకపోకలూ లేవు.

★ ★ ★

ఏదో పనిమీద హైదరాబాద్‌కొచ్చి పని పూర్తయ్యాక గోపాల్ యింటికి వెళ్ళాడు వాళ్ళ పెదనాన్న. ఇంట్లో అందరూ సినిమాకె ళ్ళడంతో గోపాల్ ఒక్కడే ఉన్నాడు.

''ఏమిరా సుపుత్రా! నువ్వెంతో బుద్ధిమం తుడవనుకున్నాం గాని నువ్వు కూడా అందరి లానే తల్లిదండ్రుల్ని వదిలేసి పెళ్ళాంతో కులుకుతున్నావన్నమాట!'' నవ్వాడు.



''అలాంటిదేం లేదు'' కంగారు పడ్డాడు గోపాల్.

''నువ్వు వాళ్ళకి ఉత్తరాలు రాయడం లేదు. డబ్బు పంపడం లేదు. చూడడానికి వెళ్ళడం లేదు. వాళ్ళు చచ్చారో, బ్రతికే ఉన్నారో నీకు తెలి యదు! నీ భాషలో ఏమంటారోగానీ మా భాషలో దీన్ని వదిలేయడం అనే అంటాం. నీలాంటి సుపుత్రుడ్ని నీ భాషలో ఏమంటారో గానీ మా భాషలో-కృతఘ్నుడు, వాజమ్మ, పెళ్ళాం చాటు చవట-అంటాం'' గోపాల్‌ని ఉతికి ఆరేసి వెళ్ళిపోయాడాయన.

బంధువులంతా ఈ విధంగానే అనుకుంటు న్నారా! కొంపదీసి అమ్మా, నాన్నా కూడా యిలాగే అనుకుంటున్నారా! అని ఆలోచించసా గాడు గోపాల్. తీరిక లేక ఉత్తరాలు రాయ

ప్రఫుల్లచంద్ర

లేదు. వెళ్ళలేదు. వాళ్ళే యిక్కడికు రావచ్చు కదా అనుకున్నాడు. అయినా మనఃస్థితిని తప్పడ లేదు. ఎదురు తిరిగి ప్రశ్నించిం ''నిజమా?!''

తల పట్టుకొని సోఫాలో కుప్పబడిపోయాడు గోపాల్. అతని కంట కన్నీళ్ళు - కరిగిపోతున్న మానవత్వం!

అయితే ఆ తర్వాత అతడెన్నిసార్లు తండ్రికి ఉత్తరం రాద్దామనుకున్నా రాయలేకపోయాడు. స్వగ్రామం వెళ్దామనుకున్నా వెళ్ళలేకపోయాడు. బంధువులు నిందిస్తారనో, తండ్రి తిడతాడనో, ఏదో భయం. ఊబిలో కూరుకుపోతున్నట్లు తెలుస్తున్నా బయట పడలేని బలహీనత. అతనిని అడపాదడపా కన్నీళ్ళు ముంచెత్తుతున్నాయి. ఆ కన్నీళ్ళు అతని దౌర్బల్యం!

మొత్తానికి ధైర్యం తెచ్చుకొని స్వగ్రామం రావడానికి ఏడెనిమిదేళ్ళు పట్టింది. అప్పటికే నాన్న రిటైర్ అయి ఐదేళ్ళయింది. ఎలా ఉన్నారో, ఏం చేస్తున్నారో వాకబు చేశాడు. ధైర్యం కూడదీసుకుని వచ్చాడు. తల్లిదండ్రుల్ని తనతో తీసుకెళ్ళడానికే వచ్చాడు. తండ్రి ఎంత తిట్టిపోస్తాడో, తల్లి ఎంత ఏడుస్తుందో అని భయపడ్డాడు. కానీ అవేవీ లేకపోవడం ఆశ్చర్యమే. నా తల్లిదండ్రులు అందరిలాగా కాదు, అనుకున్నాడు తృప్తిగా.

★ ★ ★

అమ్మ పేరంటం నుంచి వస్తూ వస్తూ మార్కెట్‌కెళ్ళి ఉప్పు చేప ముక్కలు తెచ్చింది. వాటిని వేపుతోంటే యిల్లంతా వాసన. గోపాల్ నోరూరిపోయింది. కడుపునిండా గాలి పీల్చుకున్నాడు. పప్పుచారు, ఉప్పుచేపతో భోజనం అతనికెంతో యిష్టం. ఛీ ఛీ కంపు, కంపు అంటూ రాధ ఉప్పు చేపను దగ్గరకు రానివ్వదు. అమ్మ కడుపు చూస్తుంది. ఆలి జేబు చూస్తుంది- అన్న సామెత తన విషయంలో నిజమే.

భోజనం చేస్తోంటే ఎంతో తృప్తిగా, హాయిగా వుంది. వెంటనే కన్నీళ్ళు తిరిగాయతనికి. ఆ కన్నీళ్ళు- తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత!

భోజనం అయ్యాక వాళ్ళని తనతో హైదరాబాద్‌కి వచ్చేయమన్నాడు గోపాల్.

''ఏం! కోడలికి ఒంట్లో బాగులేదా?'' తక్కున అడిగాడు రామయ్య. కాసేపాగి- ''కోడలికి బాగులేదు కదూ! పని పాట్లు చేసుకోలేకపోతోం కదూ! వంట చేయడం, పిల్లలకు నీకూ భోజనం క్యారేజీలు సిద్ధం చేయడం, పిల్లల్ని చదివించడం చేయలేకపోతోంది కదూ! ఈ బాధ్యత తీసుకోవడానికి మీ అత్తగారు వాళ్ళు సిద్ధంగా లేరు కదూ!'' తూటాలాగా వెంటవెంటనే ప్రశ్నలు పేల్చాడు రామయ్య.

ఆయన చెప్పిందంతా నిజమే. గోపాల్ అవాక్కై పోయింది.

తలవంచిన తనయుడి భుజంమీద చేయి వేసి ''చూడు బాబూ! ఇంకో నెల రోజుల్లో పిల్లలకు వేసవి సెలవులే కదా. అంతవరకూ ఎలాగో తంటాలుపడి సెలవుల్లో అందరూ యిక్కడికే వచ్చేయండి. ఇక్కడా మంచి డాక్టర్లే ఉన్నారు. కోడలికి నయం అయేనరకూ కంటికి రెప్పలా మేము చూసుకుంటాం'' మృదువుగా అన్నాడు రామయ్య.

''మీరే అక్కడికి రావచ్చు కదా'' భయపడుతూనే అడిగాడు గోపాల్.

తీక్షణంగా కొడుకు వైపు చూస్తూ ''నీ దయా దాక్షిణ్యాల మీద బ్రతకడం మాకు నామోషీ కాదు. కోడలి దయా దాక్షిణ్యాలు లేకపోయినా సర్దుకుపోగలం. కానీ ఒకే యింట్లో ఉంటూ నీ అత్తమామలు పెత్తనం చెలాయిస్తోంటే నీ తల్లిదండ్రులు ఊడిగం చేయడం నీకు సిగ్గనిపించకపోయినా మాకు నచ్చదు. నీ యింట్లో నీ అభిమతమూ, నీ అధికారమూ చెల్లేరోజున తప్పక వస్తాంలే'' సూటిగా చెప్పాడు రామయ్య.

బాణం దెబ్బతిన్న పక్షిలాగ విలవిల లాడిపోయాడు గోపాల్. కన్నీళ్ళు ఉబికి ఉబికి వస్తున్నాయి. ఈ కన్నీళ్లు- బాధ.

ఆ కన్నీరు చూసి కరిగిపోయిన రామయ్య కొడుకుని అక్కున చేర్చుకొని తల నిమురుతూ ''ఎందుకురా ఆ కన్నీరు! మాకు మీ మీద కోపం లేదు. కక్ష తీర్చుకోవాలన్న కోరికా లేదు. మా నుంచి నీకే సమస్యా రాకుండా నువ్వు హాయిగా ఉండడమే మాకు కావాలి. ఒకసారి బ్రద్దలైన మా గుండెల్ని ఎలాగో అతికించుకున్నాం. హాయిగానే ఉన్నాం. ఇప్పుడు మేము మీ యింటికొస్తే మళ్ళీ అవమానాలు తప్పవు. ఇంట్లో ఘర్షణ, తగువులు తీర్చలేక నీకు బాధ, మాకూ బాధ. మేము వెనక్కి వచ్చేయడం, ఇంకోసారి గుండెలు పగలడం-ఇవన్నీ అవసరమా? ఇంకోసారి బ్రద్దలైతే ఈ గుండెలింక అతుకుపడవు నాయనా! నేను బాగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం యిది. మీరే ఇక్కడికి రండి. మేము నీ యింటికి రాము'' అన్నాడు.

ఆ స్వరంలోని మృదుత్వం, వాత్సల్యం గోపాల్ హృదయాన్ని ఛెళ్ళున తాకాయి. దుఃఖంతో, కన్నీటితో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. ఆ కన్నీళ్లు-తన చేతగానితనం!

★

## చాలా తేలిక

**సినీరంగంలో అటు తల్లిదండ్రులో, ఇటు అన్నదమ్ములో ఉంటే వారి సహకారంతో ఇక్కడ రాణించడం చాలాతేలిక. వారసుల తాకిడి అటు బాలీవుడ్‌లో, ఇటు టాలీవుడ్‌లో ప్రభంజనం సృష్టిస్తోంది. అందుకే బాలనటులుగా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటే ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా బాలీవుడ్‌లో ముందుకి దూసుకుపోవచ్చునంటున్నాడు ఫర్దీన్‌ఖాన్. 'ప్రేక్షకులు బాలనటుడిగా ఆదరిస్తే హీరోగా ఎదిగాక వారి ఆకాంక్షలకు అనుగుణంగా నటించాల్సి ఉంటుంది. ఈరోజుల్లో వారసత్వం కంటే టాలెంట్‌కే ఎక్కువ ఆదరణ ఉంటోంది'అంటూ చిన్న సైజ్ లెక్చర్ దంచేశాడు ఫర్దీన్.**

